# <u>పత్రికా ప్రకటన</u>

**తేది: 03.09.2017**

# <u>"విజయవాడ సిటీ ట్రాఫిక్ వార్డెన్స్" ప్రారంభం</u>

విజయవాడలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ట్రాఫిక్‌కు అదే విధంగా వాహనాల రాకపోకలకు అంతరాయాలు ఏర్పడకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నగర పోలీసు శాఖ పలు చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, క్రమబద్ధీకరణ మరియు అవగాహనకు సంబంధించి 11 ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లు 100 మంది ట్రాఫిక్ వాలంటీర్లతో ఏర్పాటైన **"విజయవాడ సిటీ ట్రాఫిక్ వార్డెన్స్"** ఆర్గనైజేషన్‌ను ది.3.9.17న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. పటమట ఎన్ఏసి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో సిపి గారు మాట్లాడుతూ.... వివిధ ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లు, వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, క్రమబద్ధీకరణ అలాగే అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొని పోలీసులకు సహకరించి, ప్రజలకు సేవచేయడం ఆహ్వానించదగిన శుభ పరిణామమని అభినందిస్తూ, సమాజానికి అదే విధంగా దేశానికి సేవ చేయడంలో చాలా సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు.

విజయవాడ నగరంలో ట్రాఫిక్‌కు సంబందించి అనేక ఛాలెంజ్‌లు ఉన్నాయని వీటిలో ప్రధానంగా రోడ్ ఇంజనీరింగ్, ట్రాఫిక్ కంట్రోల్ మెకానిజమ్, అవగాహన తదితర అంశాలతో కూడిన సమస్యలు ముడిపడి ఉన్నాయన్నారు. ఆయా అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ట్రాఫిక్‌కు సబంధించి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల గురించి ఎంతమంది ప్రజలకు అవగాహన ఉంది? ఉన్నా, ఎంతమంది వీటిని పాటిస్తున్నారు అనే విషయాలు కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా వరకు అధికమించి మెరుగైన సేవలు అందించేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ క్రమంలో పాఠశాల స్థాయి నుండి కళాశాలు, వేరువేరు విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు ఇందులో పాల్గొనడం ద్వారా 100 మంది వాలంటీర్లతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వేల సంఖ్యలో పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా "విజయవాడ సిటీ ట్రాఫిక్ వార్డెన్స్" ఆర్గనైజేషన్‌కు సంబంధించిన మొబైల్ యాప్**"http://www.vijayawadatrafficwardens.com/"**ను ప్రారంభించి, ట్రాఫిక్ వాలంటీర్లకు జాకెట్‌లు, టోపీలను నగర పోలీస్ కమీషనర్ గారు గారు అందజేయడం జరిగింది.

ఆంధ్ర లయోలా కళాశాల విశ్రంత ప్రొఫెసర్ శ్రీ ఎం.సి.దాస్ గారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ముందుకు నడిపించగా, సిఐఐ ప్రెసిడెంట్ శ్రీ ముత్తవరపు మురళీకృష్ణ, ఎఫ్‌ట్రానిక్స్ ఎండి శ్రీ డి.రామకృష్ణ, జివివి ప్రాజెక్ట్స్ ఎండి శ్రీ వి.రంగ ప్రసాద్, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 మరియు ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, ట్రాఫిక్ ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలాగే (1) లయన్స్ క్లబ్ (2) కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోషియేషన్, (3) రోటరీక్లబ్ (4) ఎఫ్‌ట్రానిక్స్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ (5) మార్గం ఫౌండేషన్ (6) వివేకానంద యూత్ అసోషియేషన్ (7) అభయ కేర్ ఫౌండేషన్ (8) యూత్ ఫర్ సేవ (9) దిల్‌సే సేవ ఫౌండేషన్ (10) ఆంధ్ర ప్రగతి సొసైటీ (11) మరియు వీరు తదితర 11 ఆర్గనైజేషన్‌లు సంస్థల ప్రతినిధులు, 100 మంది ట్రాఫిక్ వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

-- xx --